# కేసీఆర్‌తోనే తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి

● అచ్చంపేటలో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం ● దీక్షా దివస్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు

అచ్చంపేట : తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన నాయకులు

అచ్చంపేట, నవంబర్ 29 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని గర్జించి ఆమరణ దీక్షకు దిగడంతో కేంద్రం దిగివచ్చి తెలంగాణ ఇచ్చిందని బీఆర్ఎస్ అచ్చంపేట సీనియర్ నాయకుడు అమినోద్దీన్ అన్నారు. దీక్షా దీవస్‌ను పురస్కరించుకోని శుక్రవారం అచ్చంపేట బస్టాండ్ ఎదుట ఉన్న తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాల వేసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం నాగర్‌కర్నూల్‌లో చేట్టిన దీక్షా దీవస్ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా అమినోద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధనకు కేసీఆర్ అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ నేత కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దీక్షకు దిగి తన ఉక్కు సంకల్పాన్ని చాటారన్నారు. రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమనేతగా పదేళ్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు తీవ్రకష్టాల్లో ఉన్నారని ఏ వర్గాన్ని చూసిన కాంగ్రెస్‌పై నిప్పులు చెరుగుతున్నారని చెప్పారు. సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోవడం లేదని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట సింగిల్‌విండో చైర్మన్ రాజిరెడ్డి, బల్మూర్ రైతుసమితి మాజీ మండలాధ్యక్షుడు వెంకటయ్య, అమ్రాబాద్ సింగిల్ విండో డైరెక్టర్ శంకర్‌మాదిగ, సర్పంచుల సంఘం మాజీ మండలాధ్యక్షుడు అంజి, కృష్ణామాచారి, వంశీ నాయక్, పెంటయ్య, రవీందర్ పాల్గొన్నారు.

**వెల్దండలో..**

వెల్దండ, నవంబర్ 29 : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి వెల్దండ మండలం నుంచి పలువురు బీఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ మాట్లాడుతూ దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కేసీఆర్ తన ప్రాణాలను లెక్క చేయకుండా దీక్ష చేయడంతోనే తెలంగాణ సిద్ధించిందన్నారు. కార్యక్రమానికి వెళ్లిన వారిలో నాయకులు రమేశ్‌గౌడ్, రాజు, ప్రసాద్, శివ ఉన్నారు.

**కల్వకుర్తిలో..**

కల్వకుర్తి, నవంబర్ 29 : జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన దీక్షా దివస్ కార్యక్రమానికి శుక్రవారం కల్వకుర్తి నియోజర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులతోపాటు, కేసీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కల్వకుర్తి మండలం నుంచి కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్ నాగర్‌కర్నూల్‌కు వెళ్లారు.

**వంగూరులో..**

వంగూరు, నవంబర్ 29 : జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో నాయకులు నరేందర్‌రావు, నర్సింహారెడ్డి, ఎల్లాగౌడ్, అంజి, రమేశ్, బాలస్వామిగౌడ్, శాయిబాబు, శ్రీనివాసులు, చంద్రయ్య, జంగయ్య, బాలస్వామి, వెంకటయ్యగౌడ్, జీవన్, ఫకీరా ఉన్నారు.

**కోడేరులో..**

కోడేరు, నవంబర్ 29 : జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన దీక్షాదివస్ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాలనుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. మండలకేంద్రంలో అమరవీరుడు శ్రీకాంతాఆచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడినుంచి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆదిసోమనాథ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఏర్పాటుకు బీఆర్ఎస్ అధినేత అనేక రూపాల్లో ఉద్యమాలు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు బొట్టు వెంకటస్వామి, మాజీసర్పంచులు వెంకటస్వామి, పిట్టలరాములు, శ్రీశైలం, యూత్‌నాయకులు రాజు, లాలు, రామకృష్ణ, షఫి, సాయిబాబు, లక్ష్మణ్, రాంప్రసాద్, నరేశ్, నాగరాజు, మహేశ్, వెంకటేశ్, రాముడు, బాలస్వామి, చంద్రయ్య తదితరులు తరలివెళ్లారు.

వంగూరు : నాగర్‌కర్నూల్‌కు వంగూరు మండల బీఆర్ఎస్ శ్రేణులు

**చారకొండలో..**

చారకొండ, నవంబర్ 29 : జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దీవస్ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. నాగర్‌కర్నూల్‌కు వెళ్లిన వారిలో మండలాధ్యక్షుడు రవీందర్, యూత్ ప్రెసిడెంట్ చండీశ్వర్‌గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ యాదయ్యగౌడ్, నాయకులు రమేశ్, రామకృష్ణ, సలీం, జానపండు, జంగయ్య, రాంలాల్ పాల్గొన్నారు.

చారకొండ : మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, బీఆర్ఎస్ నాయకులు

కోడేరు : అమరవీరులస్థూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

వెల్దండ : దీక్షా దివస్‌లో పాల్గొన్న వెల్దండ నాయకులు

## రైతు సంక్షేమానికి ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేటరూరల్, నవంబర్ 29 : రైతు సంక్షేమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని చందాపూర్-బ్రహ్మణపల్లి శివారులో గల చంద్రసాగర్ చెరువు కింది ఆయకట్టు రైతులు, అధికారులతో కలిసి ఆయన నీటి విడుదల చేశారు. రబీ సీజన్ పంటలకు అవసరమయ్యే సాగునీటి ఆయకట్టు చంద్రసాగర్ చెరువు కింద ఉందని 560 ఎకరాల ఆయకట్టు నీటి విడుదల చేసినట్లు ఇరిగేషన్ డీఈఈ బాలస్వామి తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రమేశ్, పాలశీతలీకరణ చైర్మన్ నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ మంత్రియనాయక్, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జీపీ భవనల నిర్మాణాలకు భూమిపూజ

శిలాపాలకాన్ని అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూరు, నవంబర్ 29 : గ్రామ పంచాయతీ నూతన భవనల్లో నూతన సర్పంచులు బాధ్యతలు చేపట్టాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని తుమ్మెన్‌పేట, బాణాల గ్రామాల్లో ఆయన అంగన్‌వాడీ కేంద్రాలకు, జీపీ భవనల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవనల నిర్మాణాలను మూడు నెలల్లో పూర్తి చేయలన్నారు. పనులు నాణ్యతగా ఉండాలని, నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం బాణాల గ్రామంలో చెన్నకేశవ ఆలయానికి ఆయన సొంతగా రూ.5లక్షలు అందజేశారు. అదేవిధంగా తుమ్మెన్‌పేట గోదాం వద్ద రైతులకు ప్రభుత్వం ప్రకటించిన వరి పంటకు బోనాస్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో విండోచైర్మన్ నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిరంజన్‌గౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, కాశన్నయాదవ్, గిరివర్ధన్‌గౌడ్, సుధాకర్ గౌడ్, తిరుపతిరావు, మోహన్‌రెడ్డి, నర్సింగ్‌రావు, రమేశ్, అనిల్‌గౌడ్, యాదగిరిరావు, సురేశ్, పాపయ్య, విష్ణు, డీఈ చెన్నయ్య, ఏఈ శ్రీనివాసులు, సీఈవో రాజవర్ధన్‌రెడ్డి, జీపీ కార్యదర్శి ఫాజల్ ఉన్నారు.

భోజనశాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో వెంకటయ్య

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

● రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మన్ మురళి

వెల్దండ, నవంబర్ 29 : విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడొద్దని, నాణ్యమైన భోజనం పెట్టాలని విద్యా కమిషన్ రాష్ట్ర చైర్మన్ మురళీ అన్నారు. శుక్రవారం వెల్దండ మండలంలో ఆయన పర్యటించి బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ, ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, ఎమ్మార్సీ పాఠశాలలో కూరగాయలు, వంట సరకులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎప్పటికప్పుడు తాజా కూరగాయలు వండి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. విద్యా అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఈవో రాజేశ్వర్‌రావు, ఎంఈవో చంద్రుడు, ప్రిన్సిపాల్ స్రవంతి, హెచ్ఎం రవీందర్, అధికారులు ఉన్నారు.

**నాణ్యతలో నిర్లక్ష్యం వహించరాదు**

అమ్రాబాద్, నవంబర్ 29 : విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహించరాదని ఎంపీడీవో వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా పాఠశాల ఆవరణాన్ని, మరుగుదొడ్లు, డార్మెటరీలు, భోజనశాల, ముడి సరకులు, భోజనాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఉమా, వంట సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పీఆర్ఏఈ రుక్మానంద, ఏపీవో రఘు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**విద్యాప్రమాణాలు పెంపొందించాలి**

అచ్చంపేటరూరల్, నవంబర్ 29 : విద్యార్థుల విద్య ప్రమాణాలు ఉపాధ్యాయులు పెంపొందించాలని ఎంఈవో జీవన్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఐనోల్ జెడ్పీ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం బాలస్వామితో కలిసి బొమ్మనపల్లి, కిష్టాతండా, శివారుతండా, కొర్రతండా, చేదురుబావి తండా, బ్రహ్మణపల్లి, బుడ్డతండా, అంకిరోనిపల్లి, అంకిరోనిపల్లి పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పరిసరాలతో పాటు వంట రూంను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వంట సరకులను పరిశీలిస్తున్న మురళి

## రెండు రోజుల జైలు శిక్ష

కల్వకుర్తి రూరల్, నవంబర్ 29 : డ్రంకన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఇద్దరికి శుక్రవారం కల్వకుర్తి కోర్టు న్యాయమూర్తి కావ్య రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.100జరిమానా విధించినట్లు కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. ఇటీవల పోలీసులు నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ టెస్ట్‌లో కల్వకుర్తి మండలం తర్నికల్ తండాకు చెందిన పత్యా, తెల్కపల్లి మండలం కార్వంగకు చెందిన కుర్మయ్యలను శుక్రవారం పోలీసులు కోర్టులో హాజరుపరచగా వారికి న్యాయమూర్తి రెండు రోజుల శిక్ష, రూ.100 జరిమానా విధించారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడపవద్దని సూచించారు.

## కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

● మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి

తాడూరు, నవంబర్ 29 : కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి అన్నారు. తాడూరు మండలం మేడిపూర్ గ్రామానికి చెందిన బొల్లె రాము ఆరు నెలల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతనికి పార్టీ సభ్యత్వం ఉండడంతో పార్టీ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ ఉండడంతో రూ.2లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పరమేశ్, నరేశ్, అశోక్, రేణయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

## జగదీశ్ హత్య మిస్టరీని ఛేదించిన పోలీసులు

● భర్తను హతమార్చిన భార్య ● నిందితులు అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 29 : అక్రమ సంబంధానికి అడ్డుపడుతున్నాడని భావించిన ఓ కసాయి భార్య ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తను హత్య గావించిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటు చేసుకున్నది. వివరాలోకి వెళ్తే తూడుకుర్తికి చెందిన మృతుడు గొల్ల జగదీశ్, గద్వాల్‌కు చెందిన గొల్ల కీర్తి ప్రేమించుకొని 2011లో యాదగిరిగుట్టలో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి టీచర్‌గా పని చేస్తూ చనిపోగా కారుణ్య నియామకంలో కుమారుడికి అటెండర్‌గా జిల్లా పరిషత్ ఆఫీస్‌లో ఉద్యోగం కల్పించారు. ప్రస్తుతం బిజినేపల్లి మండలం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతో కుటుంబ, కుల పెద్దల సమక్షంలో రాజీ పరిచారు. కీర్తి మూడు నెలలుగా ఓ రియల్ ఎస్టేట్ నందు సేల్స్ ఉమెన్‌గా పని చేస్తుంది. ఈ క్రమంలో అదే రియల్ ఎస్టేట్‌లో పని చేసే గుడ్లనర్వకు చెందిన మందలి నాగరాజుతో పరిచయం ఏర్పడి అక్రమ సంబంధానికి దారి తీసింది. వీరి అక్రమ సంబంధ విషయం ఇరువురి కుటుంబాలకు తెలిసి తరచు గొడవలు కూడా జరిగేవి. కీర్తి ప్రియుడు నాగరాజు ఇద్దరు తమకు అడ్డుగా ఉన్న జగదీశ్‌ను తొలగించుకోవాలని ప్లాన్ వేశారు. కీర్తి తెలివిగా ఈనెల 24న దేవుని దర్శనం పేరిట తన తల్లి ఇంటికి భర్తను తీసుకునిపోయింది. అక్కడికి నాగరాజుతో మందు కలిపి కల్లును తెప్పించి భర్తకు తాగించింది. స్పృహ కోల్పోయిన తర్వాత నాగరాజు కారులో గద్వాల నుంచి తూడుకుర్తి శివారులోని జగదీశ్వర్ వ్యవసాయ పొలం వరకు తీసుకొని వచ్చి కరెంటు షాక్‌తో చంపాలనుకున్నారు. కరెంటు లేకపోవడంతో పక్కనే ఉన్న కేఎల్ఐ కాల్వ వద్దకు తీసుకెళ్లి నాగరాజు మరో స్నేహితుని సహాయంతో కలిసి కాల్వలో పడేసి హత్య గావించారు. నవంబర్ 25 న స్థానికులు కేఎల్ఐ కాల్వలో డెడ్‌బాడీ ఉందని బిజినేపల్లి పోలీసులకు సమాచార మందించారు. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతుడి కుటుంబీకులు భార్య కీర్తి ప్రవర్తనపై ఫిర్యాదు చేయడంతో పోలీసుల అదుపులో విచారించగా తానే హత్య చేశానని అంగీకరించింది. ఈ కేసులో అరెస్టు అయిన కీర్తి, నాగరాజు, సాయికుమార్ వీరికి సహకరించిన పద్మ, శివ, సుధాకర్‌లను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు తెలిపారు. పరారీలో ఉన్న మరో నిందితుడు మోహన్‌గౌడ్‌ను త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు. శరీర సుఖానికి అలవాటు పడి తమ కుటుంబాలను నాశనం చేసుకోవద్దని జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు.

## నల్ల బ్యాడ్జీలతో కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

కోడేరు, నవంబర్ 29 : మండల కేంద్రంలో ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట సర్వశిక్షాఅభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో శుక్రవారం నిరసన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రెగ్యులర్ చేస్తామని ప్రతిపక్ష హోదాలో ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి రెగ్యులర్ చేస్తామన్నారు. అది వీలుగాని పక్షంలో వెంటనే పేస్కేల్ అమలుచేస్తామని హనుమకొండ దీక్షా శిబిరానికి వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని లేనిచో దశలవారిగా ఆందోళన చేపడుతామన్నారు. 15 రోజుల్లో న్యాయం చేయకపోతే సమ్మెకు వెళ్తామని ఈనెల 18న విద్యాశాఖ కమిషనర్‌కు నోటీసు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు బంగారయ్య, నాగేంద్రం, చంద్రశేఖర్, సాయికుమార్, విజయలక్ష్మి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక

బీఆర్ఎస్‌లో చేరుతున్న మాజీ ఎంపీటీసీ జీవన్

వంగూరు, నవంబర్ 29 : మండలంలోని సర్వారెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు జీవన్ శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు గులాబి కండువా వేసి బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి, ఫకీరా, నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ

వెల్దండ, నవంబర్ 29 : కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు శుక్రవారం వెల్దండ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలు పోలీస్ సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్సై కురుమూర్తి పాల్గొన్నారు.

## ఓపెన్‌స్కూల్‌కు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దకొత్తపల్లి, నవంబర్ 29 : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో ఓపెన్ స్కూల్‌లో పదోతరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యను అభ్యసిచేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హెచ్ఎం శివ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు.

## ఆర్ఎస్ ప్రవీణ్‌కు క్షమాపణ చెప్పాలి

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 29 : జిలా కేంద్రంలోని స్వేరోస్ ఇంటర్నేషనల్ నాగర్‌కర్నూల్ జిల్లా నాయకులు ఓ ప్రైవేట్ క్రీడా మైదానంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై అసత్య ఆరోపణలు చేసిన మానవతారాయ్ తన మాటల్ని వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని జిల్లా అధ్యక్షుడు బండమీది కృష్ణ డిమాండ్ చేశారు. గురుకుల కార్యదర్శిగా ఉన్నప్పుడు పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడానికి ఎంతో కృషి చేశారని అలాంటి మానవత్వం ఉన్న గొప్ప వ్యక్తిని విమర్శించే స్థాయి మా నవతారాయ్‌కు లేదని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి పాకుల శివశంకర్, జాయింట్ సెక్రటరీ రాము, సంపత్‌కుమార్, మంతటి ఆనంద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐడీ స్వర్ణోత్సవాల్లో పాల్గొన్న ఎంపీ

కొల్లాపూర్‌రూరల్, నవంబర్ 29 : పట్టణంలో ఆర్ఐడీ స్వర్ణోత్సవాల్లో శుక్రవారం ఎంపీ మల్లురవి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మైహోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావును అభినందించారు. అనంతరం పుస్తకప్రదర్శన నిర్వహించిన కవి మధుసూదన్‌శర్మ, శాస్త్రవేత్త రాంగోపాల్‌రావు ఎల్లూరు శివారెడ్డి, ప్రభాకరరావు నర్సింహారెడ్డి, అందెశ్రీ, కొల్లాపూర్ విమల, వెంకటదాసు, ఆమని కృష్ణ సామశిల తిరుపాలును అభినందించారు.

## జాతీయ సేవా పథకంలో పశువైద్య శిబిరాలు

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 29 : పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వ విద్యాలయం రాజేంద్రనగర్ హైదరాబాద్ పశువైద్యులచే తెలంగాణ పాడి పరిశ్రమ సమాఖ్య లి.ఆధ్వర్యంలో నిపుణులైన అధ్యాపక బృందం పశువైద్యులు వివిధ గ్రామాల్లో డిసెంబర్ మొదటి వారంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ శిబిరాలను కల్వకుర్తి పరిసర ప్రాంతాలల్లో వివిధ గ్రామాల్లో డిసెంబర్ 1 నుంచి 7వ రకు నిర్వహిస్తారు. ఈ శిబిరాలు ప్రతి రోజు ఉదయం 8గంటల నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పశు పోషకులు ఈ సదావకాశాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవీ.రమేష్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**HOUSE FOR SALE**

★LUXURIOUS INDEPENDENT HOUSE FOR SALE AT YENUGONDA, G+1. 150 Sq.Yrds., Prime location, secure neighborhood, all the essential amenities located nearby. Price : 1 crore, **Contact: 9966698792, 9505506523.**

NT- MBNR

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

## ఐక్యతతో ధైర్యంగా పోరాడాలి

బల్మూరు, నవంబర్ 29 : మైనింగ్ పనులు రద్దు అయ్యే వరకు ఐక్యతతో పోరాడాలని తెలంగాణ రాష్ట్ర పౌరహక్కుల పోరాట సమితి అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన రైతులు, గ్రామస్తులు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ పాలకులు, పోలీసులు భయభ్రంతులకు, భయపెడుతే ఐక్యకంగా ధైర్యంగా ఉండాలన్నారు. మైనింగ్‌తో ప్రభుత్వానికి ఎలాంటి లాభం లేదన్నారు. ఉమ్మడి అనంతవరం గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు అప్పటి పాలకులు తీర్మానం చేసి మైనింగ్ శాఖ సర్వే చేసిందన్నారు. కానీ కొంతమంది కాంగ్రెస్ నాయకులు కవలనే పనులను చేయిస్తున్నుట్ల ఆయన ఆరోపించారు. గ్రామంలో కొంతమంది పేర్లు పోర్జరీ సంతకాలు చేసి మైనింగ్ అధికారులకు ఇచ్చిన వారిపై కోర్టులు కేసు వేశారని ఆయన సూచించారు. మైనింగ్ పనులను బంద్ చేసేవరకు శాంతియుతంగా పోరాటం చేయలన్నారు. దానికి మైలారం గుట్ట మైనింగ్ పోరాట హక్కుల కమిటీని ఆయన సమక్షంలో గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా వెంకటేశ్వర్లు, దేవస్వామి, పాండు, వెంకటయ్య, అంతయ్య, శ్రీను, భగవాన్‌రెడ్డి, బుచ్చిరెడ్డిలతోపాటు మరో 10మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. మైనింగ్ అపేవరకు ఉద్యమిస్తామని నూతన కమిటీ సూచించారు. కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ

కోడేరు, నవంబర్ 29 : మండల కేంద్రంలో జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలతో పాటు కోడేరు, పసుపుల గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తాసీల్దార్ విజయ్‌కుమార్ తనిఖీ చేశారు. ముందుగా గురుకుల పాఠశాలకు వెళ్లి రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం వంటలను పరిశీలించారు. అనంతరం కోడేరు, పసుపుల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయనవెంట ఆర్ఐ సురేందర్ పాల్గొన్నారు.

## ఎస్‌టీయూలో జిల్లా కౌన్సిల్ సమావేశం

నాగర్‌కర్నూల్, నవంబర్ 29 : జిల్లా కేంద్రంలోని ఎస్‌టీయూ భవన్‌లో అధ్యక్షుడు ఎస్.మురళి అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పర్వత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు ప్రమేయం లేకు